క్లుప్తంగా

విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట



నగదు బహుమతి అందజేస్తున్న సత్యనారాయణ, నర్సింహమూర్తి

సరుబుజ్జిలి: విద్యారంగానికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధిక నిధులు కేటాయిస్తున్నారని మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యానారాయణ అన్నారు. పురుషోత్తపురం జెడ్పీ హైస్కూల్ నుంచి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు రామ్మోహన్, తారకేశ్వరరావుకు మంగళవారం నగదు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పైడి నర్సింహప్పారావు, ఎండోమెంట్ రిటైర్డ్ ఆర్జేసీ గున్ను నర్సింహమూర్తి, హెచ్ఎం తులసీరావు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ



విద్యా సామగ్రి అందజేస్తున్న గేదెల మురళి, తదితరులు

సారవకోట: మండలంలోని చీడిపూడికి చెందిన గేదెల మురళి తన తల్లి జయలక్ష్మి జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం రూ. 30 వేల విలువ చేసే విద్యా సామగ్రి పంపిణీ చేశారు. హెచ్ఎం పాటోజు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు నిక్కు కృష్ణారావు, గేదెల క్రాంతి పాల్గొన్నారు.

ఎంపీడీఓగా రేణుక

సారవకోట: ఎంపీడీఓగా రేణుకకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న విశ్వేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఇక్కడ ఈఓపీఆర్డీగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేణుకను ఎంపీడీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

నేడు నరసన్నపేటలో గడపగడపకు మన ప్రభుత్వం

నరసన్నపేట: మేజరు పంచాయతీలోని సచివాలయం-1 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి, సర్పంచ్ బూరల్లి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బజారు, మఠం, బైరి వీధుల్లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

క్రీడా కిట్లు అందజేత



క్రీడా పరికరాలను అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మి

ఎల్.ఎన్.పేట: మండలంలోని చింతలబడవంజ పంచాయతీ పరిధిలోని చింతలబడవంజ, డొంకలబడవంజ గ్రామాల్లోని రెండు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సర్పంచ్ ఊట లక్ష్మి మంగళవారం క్రీడా కిట్లును పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆమె విద్యార్థులకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం రూ.30 వేల విలువ చేసే క్రీడా కిట్లు అందజేశారు. విద్యార్థులు చదువులతోపాటు ఆటల్లోను పోటీ పడాలన్నారు. ఆటల్లో ప్రతిభ చూపించే విద్యార్థులకు ఉన్నత చదువులు, ఉద్యోగాలు పొందే సమయంలో ప్రత్యేక అవకాశాలు ఉంటాయన్నారు. స్థానిక పెద్దలు ఊట సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓలపై తహసీల్దార్ ఆగ్రహం

పొందూరు: మండలంలోని గోకర్నపల్లిలో ఇంటింటా సర్వేపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న బీఎల్ఓలపై తహసీల్దార్ వైవీ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గోకర్నపల్లి సచివాలయంలో బీఎల్ఓలతో సమీక్ష నిర్వహించారు. రీసర్వే ప్రారంభమై 25 రోజులు దాటినా కేవలం 15 శాతం సర్వే మాత్రమే చేయడంతో బీఎల్ఓలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. శతశాతం పురోగతి సాధించకుంటే తగిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. లోలుగులో 92వ బూత్ బీఎల్ఓ సర్వే విషయంలో నిర్లక్ష్యం చేయడంతో మెమో జారీ చేసినట్లు చెప్పారు.

కడుములో పారిశుద్ధ్య పనులు



మురుగును తొలగిస్తున్న కార్మికులు

కొత్తూరు: మండలంలోని కడుము కాలనీలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మగళవారం పారిశుధ్ద్య పనులు చేపట్టారు. మురుగు నీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించారు. ఈ పనులను సర్పంచ్ గజ్జ రామారావు పర్యవేక్షించారు.



ఆమదాలవలస రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీపీ తమ్మినేని శారదమ్మ



పోలాకి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద విశ్వశాంతి విద్యార్థుల విన్యాసాలు



పోలాకి: మబగాంలో జాతీయ జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

మువ్వన్నెల జెండా రెపరెపలు

- వాడవాడలా స్వాతంత్య్ర వేడుకలు
- త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. నరసన్నపేట, పాతపట్నం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో 77వ స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకున్నారు. వారి త్యాగాలను మరువలేమని కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, మిఠాయిలను పంచిపెట్టారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: పంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు



బూర్జ: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఆమదాలవలస: స్థానిక సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జెండాను ఎగుర వేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి



ఆమదాలవలస: మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఎగుర వేస్తున్న మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్



సరుబుజ్జిలి: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ కిల్లి రమాదేవి



పొందూరు: సివిల్ జడ్జి కోర్టులో జెండా ఎగుర వేస్తున్న న్యాయమూర్తి బి.జ్యోత్స్న



నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ నాయకులు



జలుమూరు: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న జెడ్పీటీసీ విజయ శాంతి



సారవకోట: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు



ఆమదాలవలస: పోలీస్ స్టేషన్ వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్ఐ వై.కృష్ణ, సిబ్బంది



మెళియాపుట్టి: మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



పాతపట్నం: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: కేజీబీవీలో ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితుడు రామారావును సత్కరిస్తున్న ఎస్ఓ అంబిక, సిబ్బంది



పాతపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ సావిత్రమ్మ, అధికారులు



పాతపట్నం: సచివాలయంలో జెండాను ఎగుర వేస్తున్న సర్పంచ్ వేణుకుమారి, నాయకులు



నరసన్నపేట: నరసన్నపేట పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



హిరమండలం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ మేనక, అధికారులు, నాయకులు



పొందూరు: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ కిల్లి ఉషారాణి, నాయకులు, అధికారులు



పాతపట్నం: కోర్టు ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న జడ్జి జగదాంబ, సిబ్బంది



ఎల్.ఎన్.పేట: మండల పరిషత్ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



జలుమూరు: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ వాన గోపి, అధికారులు, ప్రజాప్రతినిధులు



సారవకోట: ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సిబ్బంది



ఆమదాలవలస: మెట్టక్కివలస మున్సిపల్ హైస్కూల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్



సరుబుజ్జిలి: పురుషోత్తపురం సచివాలయం వద్ద స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న ఉప సర్పంచ్ పైడి నర్సింహప్పారావు



కొత్తూరు: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ సవర సావిత్రి, నాయకులు



పాతపట్నం: ఎస్.ఎస్.మనుగు గిరిజన ఆశ్రమ పాఠశాలలో జెండాకు వందనం చేస్తున్న హెచ్ఎం అన్నాజీరావు



నరసన్నపేట: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాను ఎగుర వేస్తున్న ప్రజాప్రతిథులు, అధికారులు



జలుమూరు: అల్లాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శిస్తున్న పిరమిడ్ విన్యాసాలు

అపూర్వ సమ్మేళనం



ఒకేచోట కలిసిన పూర్వ విద్యార్థులు

నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాలల్లో 1985–86 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం అదే పాఠశాలలో కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీని ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థుల్లో ఉన్న పేదలకు ఆర్థికంగా ఆదుకోవాలని తీర్మానం చేశారు. పూర్వ విద్యార్థులు గొద్దు చిట్టిబాబు, సర్వేయర్ సింహాచలం, ఉర్లాం సతీష్, గనగళ్ల రాంబాబు, బోయిన శ్రీనివాసరావు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

– నరసన్నపేట

జాతీయ నాయకుల విగ్రహాల ఆవిష్కరణ



పెద్దలంబలో విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, తదితరులు

సారవకోట: మండలంలోని పెద్దలంబ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కొండా చంద్రభూషణరావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మూడు పాఠశాలలో మంగళవారం జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. సుమారు రూ.లక్ష ఖర్చుతో నారాయణపురం, పురుషోత్తుకర్ర ప్రాథమిక పాఠశాలల ఆవరణలలో మహాత్మాగాంధీ విగ్రహాలను, పెద్దలంబ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మహాత్మాగాంధీ, సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలను ఏర్పాటు చేసి ఎంఈఓ ఎమ్‌వీ రమణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దలంబ సర్పంచ్ ఇసై షణ్ముఖరావు, చిన్నగుజ్జువాడ సర్పంచ్ కొండాల బాబూరావు, విశ్రాంత ఉపాధ్యాయులు కొండాల గిరిధర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.